# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :161 ఎడిటర్ వి.శ్రీనివాసరావు సోమవారం సెప్టెంబర్ 01 2025




### ఎమ్మెల్యేగా పోటీకి 21 ఏళ్లు చాలు..

## రాజ్యాంగం సవరించాలి

- -కేరళలో ఎంపీ మెరిట్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- -2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని యువతకు పిలుపు
- -బీజేపీ యువత హక్కులను కాలరాస్తోందని తీవ్ర విమర్శలు
- -ఎమ్మెల్యేగా పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్
- -ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి
- -తెలంగాణలో విద్య, ఆర్థిక రంగాల అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన సీఎం

దేశంలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. 2029లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు యువత సంకల్పం తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్స్-2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కీలక డిమాండ్ చేశారు. "21 ఏళ్లకే ఐఏఎస్ అధికారులు జిల్లాలను సమర్థంగా పరిపాలిస్తున్నప్పుడు, అదే వయసున్న యువకులు ఎమ్మెల్యేలుగా ఎందుకు పోటీ చేయకూడదు?" అని ప్రశ్నించారు. దీని కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారని గుర్తుచేశారు.

2026లో జరగబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికలు, 2029లో దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి డబ్బు, అధికారం, మీడియా మద్దతు లేకపోయినా.. ప్రజల మద్దతు పుష్కలంగా ఉందని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తెలంగాణ నుంచి పోటీ చేయమని ఆహ్వానించామని, కానీ వారు కేరళను తమ కర్మభూమిగా ఎంచుకున్నారని చెప్పారు.

బీజేపీ యువత రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని అన్నారు. "దేశంలో మార్పు తీసుకురాగల శక్తి యువతకు ఉంది. యువతే మా బ్రాండ్ అంబాసిడర్లు. వారి భవిష్యత్తు కోసం వారు చేసే పోరాటం కచ్చితంగా విజయం సాధిస్తుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఉద్యమం నడుస్తోందని, అందులో అందరూ చేరాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ అభివృద్ధి నమూనా గురించి మాట్లాడుతూ, 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాష్ట్రంలో కేవలం 55 రోజుల్లో 11,055 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, 100 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

---

### సీఎం రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ తరహా

## పట్టుదల ప్రదర్శించాలి: కేటీఆర్



హైదరాబాద్ ( బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ కీలక సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం పొందేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం శాసనసభలో పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రధానికి ఐదుసార్లు లేఖ రాశానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అపాయింట్‌మెంట్లు అడగడం కాదు, చిత్తశుద్ధిని చాటుకోవాలి. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే, రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పాసయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్షకు దిగాలి" అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి, లక్ష్యం నెరవేరే వరకు తిరిగి రానని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు.

---

### కాళేశ్వరం నిర్మాణంలో తీవ్ర లోపాలున్నాయి:

-అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డ్యామ్‌కు, బ్యారేజీకి మధ్య తేడా పాటించకుండా ఘోరమైన తప్పిదాలకు పాల్పడ్డారని, దాని పర్యవసానమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ సంచలన విషయాలను వెల్లడించారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదికలోని అంశాలను ఆయన ప్రస్తావించారు.

---

## కాళేశ్వరంపై రగడ:

### అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్

#### కాళేశ్వరం నివేదికపై చర్చలో తీవ్ర గందరగోళం



తెలంగాణ శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

కాళేశ్వరం నివేదికపై చర్చ జరుగుతున్న సమయంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ సభ్యులు ఆరోపించారు. స్పీకర్ మైక్ ఇవ్వకపోవడంతో గంటన్నర పాటు వేచి చూశామని, అయినా అవకాశం రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొందరు సభ్యులు ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసి నిరసన తెలిపారు. సభ లాబీల్లో భారీ సంఖ్యలో మార్షల్స్‌ను మోహరించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో సమావేశమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. సభ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా వారు తమ నిరసనను కొనసాగించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. సభలో కాగితాలు చించివేయడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. కాళేశ్వరం నివేదికలోని వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇలా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులు సభా నియమాలను గౌరవించాలని ఆయన సూచించారు.

---

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

# సవరణ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ప్రభుత్వం ఈ రెండు బిల్లులను సభ ముందుకు తెచ్చింది. స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం కోటా కల్పించడమే ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పంచాయతీరాజ్ చట్టం-2018, మున్సిపాలిటీల చట్టం-2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీల సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి నిజాయతీ లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం మార్చిలో ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందడానికి ఢిల్లీకి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ అంశంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఈ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, కులగణన సర్వే నిర్వహించామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే మార్చిలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపామని, అవి గత ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈలోగా ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షం గవర్నర్‌ను ప్రభావితం చేసి అడ్డుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోసం ఐదుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని, అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు సాయం చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్‌ను కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.





### గత ఐదెళ్ళలో నియోజక వర్గం లోని

# రహదారులన్ని ధ్వంశం

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నియోజక వర్గంలోని పలు మండాలలతో పాటు నియోజక వర్గ కేంధ్రమైన యర్రగొండపాలెం మండలం పరిధిలోని పలు రహదారులు ధ్వంశమై రాళ్ళు ,రప్పలతో గుంతలతో ప్రజల ఇక్కట్లు వర్ణానతీతం అయిన విషయం విధితమే. నాడు విధ్యశాఖ మంత్రిగా రెండేళ్ళు, మున్సిపల్ శాఖమంత్రిగా మూడేళ్ళపాటు కొనసాగిన ఆనాటి మంత్రి నాడునేడు, భ్యూటిషియన్ అభివృద్ధి పేరుతో వేలకోట్లు సంపాయించుకున్నడనే అభియోగాలు మెండుగ ఉన్న విషయం తెలిసిందే. అయితే నియోజక వర్గానికి ఇసుమంత అభివృద్దిలో భాగమైన దాఖాలాలు లేక పోవాడంతో నియోజక వర్గ మార్పు తథ్యమై వేరే నియోజక వర్గం బదిలీ పై వెళ్ళీపోవాడం తెలిసిందే. ప్రధానంగా యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు రహదారి ఆరహదారిలో పయానం చెయాలంటే గగనంగా ఉండేది. అలాంటి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజక వర్గ ఇంచార్జ్ ప్రధానంగా రహదారులపై ద్రుష్టి సారించి యుద్దప్రతిపాదికన మొదలు పెట్టిన విషయం కూడ తెలిసిందే. అందులోళభాగంగా యర్రగొండపాలెం నుంచి తిపురాంతకం వెల్లె రహదారి మోకాళ్ళలోతు గుంతలతో ప్రయాణం సర్కస్ తలచే విధంగా ఉండటంతో ఈ రహదారిలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు తప్ప మిగత వాహనాలు నడవని పరిస్థితి ఉంది. ఈ రహదారికూడ అనుచరుల ధ్వారా ఇక్కడి ఇంచార్జ్ ధ్రుష్టికి పోయిందని ఆ రహదారికి మోక్షం కలిగినట్లే నని పలువురు చెబుతున్నారు. పనిలో పనిగా ఇక్కడి రహదారికీ ఒక వైపున డ్రైనెజ్ సౌఖర్యం ఉంది, రెండవ పైపున డ్రైనెజ్ సౌఖర్యం కలిగించాలని వినుకొండ రోడ్ అయ్యప్పనగర్ ప్రజలుకోరుతున్నారు.

## గణనాథుని సన్నిధిలో సింగంశెట్టి వారి అన్నదాన కార్యక్రమం





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో శివానగర్ లో వెలసిన శ్రీ గణనాథుని సన్నిధిలో సింగంశెట్టి వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ అన్నదాన కార్యక్రమంలో కీర్తిశేషులు సింగంశెట్టి బాలుడు వారి ధర్మపత్ని రాధమ్మ వారి కుమారులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య సింగంశెట్టి సురేష్ సింగంశెట్టి సుదీర్ ఈ కార్యక్రమానికి దాతలు.

## శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి సన్నిధానంలో మహా ప్రసాదం



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోనీ శ్రీ పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆలయ సమీపంలో వెలసిన శ్రీ అభయ విఙ్ఞేశ్వర స్వామి సన్నిధానంలో మహా ప్రసాదం ఉబయ దాత రణగాని భాను ప్రకాష్ నిర్వహించారు. ఈ మహా ప్రసాదాన్ని మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం వనజ గౌడ్ శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి సన్నిధానంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, భక్తులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి భేటీ



పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్):
పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు ఆదివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భేటీ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ వంటి విషయాలను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే, పార్టీ బలోపేతానికి సంబంధించిన వ్యూహాలు, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కూడా ఆత్మీయంగా చర్చించారు.



## చెరువులను తలపిస్తున్న చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన రహదారులు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లాచింతలపూడి ప్రధాన రహదారిలో గోతులు చెరువులను తలపిస్తున్నాయి. ఏలూరు జిల్లా చింతలపూడి ప్రధాన రహదారి పెద్ద పెద్ద గోతులతో చెరువులను తలపిస్తున్నాయి. ఆర్ అండ్ బి శాఖ నిద్రావస్తలో ఉంది. అదే విధంగా బట్టువారి గూడెం బాలావారిగూడెం రోడ్డు పరిస్తితి చాలా దారుణంగా ఉంది. గతంలో ఈ రోడ్డు పొయ్యాలని బురదలో కూర్చుని ధర్నా చేశారు. ఫలితం శూన్యం. అలాగే వైఎస్ఆర్ కాలనీ రోడ్డు పరిస్తితి కూడా దయనీయం గా ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ శాఖలు స్పందించి నగర పంచాయతీలో ఉన్న రోడ్లు మరియు ప్రధాన రహదారులు పోయాగలరని నగర పంచాయతీ ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ తరహా పట్టుదల ప్రదర్శించాలి: కేటీఆర్

"అదే తరహా పట్టుదలను రేవంత్ రెడ్డి కూడా ప్రదర్శించాలి. బీసీ బిల్లు సాధించే వరకు ఢిల్లీలోనే ఉండాలి" అని అన్నారు. 2004లోనే దేశంలో తొలిసారిగా ప్రత్యేక ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన, చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామని వివరించారు. బీసీ రిజర్వేషన్లపై ఐదుసార్లు మాట మార్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కానీ చట్టాలు లొసుగులు లేకుండా ఉండాలి. లేదంటే న్యాయ సమీక్షలో అవి నిలబడవు. కేవలం ప్రకటనలు కాదు, నిబద్ధత ముఖ్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ప్రజల సమస్యను పరిష్కరించిన సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతికుమార్

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం (ఆర్ టి ఓ) చెక్పోస్ట్ సమీపంలోని జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారీ వర్షాలు, కురుస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్య మరమ్మతుల కారణంగా రహదారి పరిస్థితి దారుణంగా మారిందని ప్రయాణికులు, వాహన దారులకు ఈ గుంతలు ప్రమాదకరంగా మారడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ సమస్యపై జీలుగుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతి కుమార్ వెంటనే స్పందించారు. స్థానిక ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జేసీబీ సహాయంతో రహదారిని చదును చేయించి, గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకున్నారు. తక్కువ సమయంలోనే రహదారి సజావుగా మారటంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల సమస్యను తక్షణమే గుర్తించి, పరిష్కారం చూపిన సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతి కుమార్ ని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి సమస్యలకు అధికారులు సత్వరమే స్పందిస్తే ప్రజలకు చాలా ఊరట కలుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### -ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈ రోజు బద్వేల్ లోని శ్రీ సుబ్బారావు ఆహ్వానం మేరకు నాలుగు రోడ్ల కూడలి నందు మరియు దూదేకుల వీధి నందు ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని గౌరవ బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఆ విఘ్నేశ్వరుడి స్వామి ఆశీస్సులతో ప్రజలు,రైతులు అందరూ సంతోషంగా ఉండాలని ప్రార్ధించడం జరిగింది.అనంతరం నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందచేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ రాజ గోపాల్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గురు మోహన్,మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ సుందర రామిరెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీ సాయి, బూత్ కన్వీనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ యద్దా రెడ్డి,మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు శ్రీ సునీల్,కౌన్సిలర్ శ్రీ అనిల్ ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నిర్మాణంలో తీవ్ర లోపాలున్నాయి:

### -అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాల వల్ల మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు గత 20 నెలలుగా పూర్తిగా నిరుపయోగంగా మారాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రూ.87,449 కోట్లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, చివరికి రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని విమర్శించారు. ఇంత భారీగా ఖర్చు చేసినప్పటికీ, కనీసం లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందించలేకపోయారని ఆయన అన్నారు.
వాస్తవానికి, వ్యాప్కోస్ నిపుణుల సూచన మేరకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేవలం రూ.38 వేల కోట్లతో పూర్తిచేసే అవకాశం ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టిందని ఉత్తమ్ గుర్తుచేశారు. 2019 నుంచి 2023 మధ్య కాలంలో కాళేశ్వరం నుంచి కేవలం 162 టీఎంసీల నీటిని మాత్రమే లిఫ్ట్ చేశారని, అంటే సగటున ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే వినియోగించారని గణాంకాలతో సహా వివరించారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం ఒక పెను విపత్తు అని మంత్రి అభివర్ణించారు. ఈ దుస్థితికి కారణమైన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎన్‌డీఎస్ఏ నివేదికను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఇదే బిల్లుకు ఆ పార్టీ మద్దతు తెలిపిందన్న విషయాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు

## బద్వేల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలుపట్టణంలోని నెల్లూరు రోడ్, వైయస్సార్ సర్కిల్లో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి విగ్రహానికి ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన మహా శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంపాటతో పాటు చెరుకు గడలు, కలసపు చెంబు, కుంకుమ భరణి, హుండీ, నోట్ల దండలు వంటి పలు వస్తువులపై వేలం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ జనసేన ఇన్చార్జి బసవి రమేష్ మృతి

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం జనసేన బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ బసవి రమేష్ గారు బ్రెయిన్ స్ట్రోక్ తో నిన్న జరిగిన మరణించడం జరిగింది... ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు అతడు ఇంటి దగ్గరికి వెళ్లి మృతిదేహాన్ని పరామర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసులు జనసేన మురళి సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కొర్రపాటి సురేంద్ర లాయర్ మువ్వ నరసింహులు చిన్ని సుబ్బారావు దద్దం నాగార్జున డివి వెంకటేశ్వర్లు మొదలైన వారు నివాళు లర్పించడం జరిగింది.



## ఆలయంలో అన్నదాన కార్యక్రమం:



కార్వేటినగరం కార్వేటినగరం లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మేన పాటి దేశమ్మ వర్ధంతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేనపాటి సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పూర్తి వ్యతిరేకత ఉంది పనితీరు మార్చుకోవాలి :

### -జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం అడమిల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రము, ఎంపీ యూపీ పాఠశాల, జడ్పీ పాఠశాలలో వరుస తనిఖీలు నిర్వహించిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ. విద్యార్థుల హాజరు, నేటి వంట వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పరిశుభ్రత పట్ల దృష్టి సారించాలని తెలిపారు. త్రాగు నీటి సౌకర్యాలను పరిశీలించారు. జడ్పీ హై స్కూల్లో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి యంత్రాన్ని త్వరితగతిన వాడుకలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలుచేస్తున్నారు, ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయా అని ఆరా తీశారు. భోజనం తయారీ విషయంలో మీపై విద్యార్థులు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, పని తీరు మార్చుకోవాలని భోజన పథకం సిబ్బందిని హెచ్చరించారు. భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా బోధనా సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజయకృష్ణ కోరారు.

# ఎన్నికల్లో కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## -ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా గ్రామీణ కళాకారులను ఆదుకుంటామని వారికి గుర్తింపు కార్డులు మరియు ఇంట్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటన చేసి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కళాకారులను గుర్తించకుండా విస్మరిస్తుందని ఇప్పటికైనా కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు డిమాండ్ చేశారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గంటేపాక శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులకు అనేక రకాల హామీలు ఇచ్చిందని అందులో భాగంగా గ్రామీణ కళాకారులను ఆదుకుంటామని వారికి ఇల్లు ఇళ్ల స్థలాలు,మరియు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి నేడు వాటిని విస్మరించిందని అన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కళాకారులను గ్రామీణ స్థాయిలో గుర్తించి వారందరికీ గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని పెన్షన్ ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కేవలం కొంతమంది కళాకారులను మాత్రమే గుర్తించి వారి పరిపాలనలో భాగస్వామ్యం చేసుకుందని అనేకమంది కళాకారులు అనేక ప్రజాఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు జానపద మరియు డప్పు కళాకారులు అనేకమంది ఉన్నారని వారందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారందరినీ గుర్తించి వారందరితో ప్రత్యేక మండల స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో కళాకారుల భవనాన్ని ఆధునికరించాలని



ప్రభుత్వ ఆధీనంలో భవనాన్ని నడపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు, మద్దూరి ఐలయ్య సహాయ కార్యదర్శి దేశపాక రవి ఉపాధ్యక్షులు గుండు నరసింహ సహాయ కార్యదర్శి కొల్లూరి శ్రావణి జిల్లా కమిటీ సభ్యులు బండారు మనీషా పిట్ట గాలయ్య గడ్డం పాండురంగం సంఘపాక స్వామి బొల్లెపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కావటి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూరెళ్ళ దేవేందర్, ప్రధాన కార్యదర్శి పీసరి వెంకట్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు సుధాకర్, పీసరి శ్రీనివాస్ రెడ్డి, నరహరి, మాజీ సర్పంచ్ కావటి మచ్చ గిరి, జక్కుల వెంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# వేమనపల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 31 : వేమనపల్లి దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను వేమనపల్లి మండల కేంద్రంలో బిజెపి వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఏటా మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీహార్ లో చేపట్టిన యాత్రలో ప్రధాని మోదీ తల్లి ని అవమానకర పదాలతో దూషించారు, ఈ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని భారత ప్రజలు ఎన్నటికీ సహించరు, రాహుల్ గాంధీ రాజకీయ జీవితంలో ఇంతకంటే పెద్ద పతనం మరొకటి ఉండదు, మోదీ తల్లిని అవమానపరిచే విధంగా మాట్లాడిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నగోశా పోచన్న, బిజెవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, బిజెపి



మండల నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కుబిడే అంజి, కూకట్లా శేఖర్, చారి, కోటారి సతీష్, మడే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్)ఆగస్టు 31: జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న వివిధ రకాల సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ అన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్లోని మోడల్ స్కూల్లో జిల్లా మహాసభ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రామ రాజేష్ ఖన్నా పాల్గొని మాట్లాడుతూ....




రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి పచ్చి 21 నెలలు గడుస్తున్న ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు సవరించి పెంచకుండా గత ప్రభుత్వం లాగే దాట వేస్తుందని, వెంటనే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల పల్ల సాదించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీయే ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి, కార్మిక హక్కులను లేబర్ లను తీసుకొచ్చి కార్పొరేట్, పెట్టుబ డిదారులకు మేలు చేస్తున్న కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని ప్రకటించటం ఎన్డీయే ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ అల్ క్యాడర్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్.సురేష్ నాయక్, మధుకర్, నాయకులు చిరంజీవి, ముస్తక్, శ్రీనివాస్, తోపాటు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక.

జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎన్ హెచ్ ఎం జిల్లా అధ్యక్షుడుగా బోగే ఉపేందర్ (ఏఐటీయూసీ), జిల్లా అధ్యక్షులుగా (ఎం.ఎల్.హెచ్ పి.) జి.గణేష్, ఎం.డీ. షకీల్,ఉపాధ్యక్షులుగా ఏ. చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుడి పెల్లి మధుకర్ (కాంటిజెంట్ వర్కర్), సహాయ కార్యదర్శిగా ముస్తాక్ హుస్సేన్, కోశాధికారి (టీ హబ్ రేడియోగ్రాఫర్) సీ.హెచ్ నాగేష్, ఈ.సీ కౌన్సిల్ మెంబర్గా (బీఎస్సీ నర్సింగ్) సౌమ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రామాయంపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 31:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మర్యాదలు సాంప్రదాయాలు మహిళలపై ఏమాత్రం గౌరవం లేకుండా ఇష్టానుసారంగా భారతీయ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. దేశానికి ప్రధాని అయిన నరేంద్ర మోడీ తల్లి పై బీహార్ ఎన్నికల్లో ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ సమక్షంలో బీహార్ ఎన్నికల "ఓటర్ అధికార్ యాత్ర" ప్రచార కార్యక్రమంలో భాగంగా రెచ్చిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని మోడీ తల్లి పై అసభ్యకరమైన పదజాలంతో చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. దేశంలో ఉండి కూడా దేశ మహిళలకు ఏమాత్రం గౌరవించకుండా కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో ఇది ఎంతవరకు సమంజసమన్నారు.రాహుల్ గాంధీ సాక్షిగా కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా ఆయన వెంటనే క్షమాపణ చెప్పి వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,జిల్లా నాయకులు శంకర్ గౌడ్,వెలుముల రమేష్,ఎల్లం,నాగరాజు,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగుర్రం ప్రశాంత్ గౌడ్ పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు మన్నే ప్రవీణ్,దిలీప్,లావణ్య ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్,మార్కు వెంకటేశం,భరత్,లక్ష్మణ్ సీనియర్ నాయకులు లావణ్య, బాసమ్ అనిల్,కటిక కార్తీక్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# గణపతి మండపాలను సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 31 : బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి తో కలిసి వివిధ గణపతి మండపాలను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పర్యటన చేయడం జరిగింది.



పట్టణంలోని అనేకచోట్ల కుంకుమ పూజ నిర్వహించుకున్నాటువంటి గణపతి మండప కమిటీ వ్యక్తులను కలిసి వారిని సన్మానించడం జరిగింది. అనంతరం వారితో కలిసి పూజలు నిర్వహించుకోవడం జరిగింది అలాగే ఆదర్శ గణేష్ మండపాలని నిర్వహిస్తున్న సల్లం కవిత మండప నిర్వాహకులని సత్కరించడం జరిగింది. బూడిద గడ్డ బస్తి వద్ద గల గణేష్ మండపానికి 25 సంవత్సరాలుగా లడ్డుని అందిస్తున్న మాదరబోయిన గోపాల్ ని పాటకుల శ్రీలత, సల్లం కవిత లను సన్మానించడం జరిగింది.

# జూదానికి బానిసై చెన్నూర్ బ్యాంకుని దోపిడీ చేసిన ఎస్బిఐ సిబ్బంది

## -అరెస్టయిన నిందితులు మొత్తం సంఖ్య 44 (ఇందులో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు)

మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్)ఆగస్టు 31 : చెన్నూర్ 2025 ఆగస్టు 23వ తేదీ ఉదయం 10.00 గంటల సమయంలో,రితేష్ కుమార్ గుప్తా, రీజినల్ మేనేజర్, ఎస్బిఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్లు నగదు రూ.1.10 కోట్లు దుర్వినియోగం చేయబడి, దొంగిలించబడ్డాయి. ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను ఏ. వెంకటేశ్వర్, ఏసీపీ జైపూర్కు అప్పగించారు. దర్యాప్తు అధికారి ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి,క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది.

ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం మరియు మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ యొక్క తాళం మేనేజర్,క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. చేస్తూ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్కు ఇచ్చినాడు. దాన్ని ఉపయోగించుకుని, నరిగె రవీందర్, క్యాషియర్, మేనేజర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగదు దొంగిలించేందుకు పథకం రచించాడు. అక్టోబర్ 2024 నుండి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు కొంగోండి బీరష్ (సేల్స్ మేనేజర్, మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, ఎస్ బి ఎఫ్ సీ మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, మంచిర్యాల్)కు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్కి బదిలీ చేసేవారు. ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు. క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్తో కుమ్మక్కై తన భార్య, మరిది స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు (అంటే 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు



చూపించారు) విత్డ్రా చేసుకున్నాడు. అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ. అలాగే క్యాషియర్ రవీందర్, ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బుఅపహరించేవాడు. దర్యాప్తు అధికారి ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు,వారికి తోడ్పడిన 41 మందితో కలిపి మొత్తం 44 నిందితులను అరెస్టు చేశారు

ఈ కేసులో ఇప్పటివరకు 15.23 కిలోల బంగారు నగలు రికవరీ అయినాయి. మిగతా బంగారు ఆభరణాలు రికవరీ చేయబడవలసి ఉంది. గోల్డ్ లోన్ కంపెనీ మేనేజర్ ల పాత్ర పై విచారణ జరుగుతుంది.



ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్,ఏ. వెంకటేశ్వర్ ఏసీపీ జైపూర్, దేవేందర్ రావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చెన్నూర్,ఆర్. బన్సీలాల్ సీఐ చెన్నూర్ రూరల్, డి. వేను చందర్ సీఐ శ్రీరాంపూర్, ఏ. ఆశోక్ సీఐ మంచిర్యాల్ రూరల్, కె.నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ బాబురావు ఇన్స్పెక్టర్ ఎస్ఐలైన పి. సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీ ప్రసన్న, కోటేశ్వర్,ఉపేందర్ రావు, చంద్రశేఖర్,రవి,హెడ్ కానిస్టేబుళ్లైన శంకర్,రవి, పీసీలైన రమేష్, ప్రతాప్, తిరుపతి,లింగమూర్తి తదితరులను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

# అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్) స్థానిక ప్రధాన చౌరస్తాలో ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపట్టి రాహుల్ గాంధీ సూచన మేరకు భారత దేశంలోనే ఎక్కడ లేనటువంటి బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా కృషిచేసి మంత్రివర్గ సహకారంతో అసెంబ్లీలో బిల్లును పాస్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఫ్లో లీడర్ మహంకాళి స్వామి బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ హాజరై బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగ్గ రాష్ట్రంగా



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారైనా బీసీల పట్ల ప్రేమతో బిసి పక్షపాతిగా ఈ బిల్లును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని వారు అన్నారు తద్వారా ప్రవేట్ ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు అమలు అయ్యేలా కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతిపల్లి ఎల్లయ్య,



ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, ఉమా సాంబమూర్తి, గడ్డం శీను, దూళికట్ట సతీష్, బాబు మియా, మహమ్మద్, నజీముద్దీన్, గుంపుల తిరుపతి, చొప్పరి శ్రీనివాస్, హనుమ సత్యనారాయణ, మోహిత్ సన్నీ, అల్లి శంకర్, జనగామ శివ, చిలకల శీను, బుర్ల శీను, గజబిన్కర్ బాబు, ఓదెలు, గుమ్మడి రవి, కార్తీక్, కృష్ణ, శాంతి, లో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

## - రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జిల్లా నాయకులు ఏడునూతల నిశిదర్ రెడ్డి

రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన రహదారి పై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిదర్ రెడ్డి, మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్న%శీ%పెల్లి పాపయ్య , వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి అని రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేయడం జరిగినది రాహుల్ గాంధీ వ్యాఖ్యలు కేవలం నరేంద్ర మోడీ, తల్లిని మాత్రమే కాదు ఇది అందరి తల్లుల్ని అవమానించినట్లే గా భావిస్తున్నారు ఇది దేశంలో అందరు మహిళల నీ కించపరచడమే రాహుల్ వ్యాఖ్యలు మహిళలకు పట్ల ఆయనకి ఉన్న గౌరవం తెలియజేస్తుంది రాజకీయంగా మోడీజీని ఎదుర్కొనలేక చౌకుబారు వ్యాఖ్యలు మోడీజీ తల్లిని దూషించే నీచ స్థాయికి దిగజారిన రాహుల్ గాంధీ తక్షణమే మోడీజీకి మహిళలకి క్షమాపణ చెప్పాలని లేని యెడల మహిళలు ఎక్కడ రాహుల్ గాంధీని దేశంలో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం ఆయనకు భయపడే ప్రసక్తే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాన్ని ఎండగడతాం రాహుల్ క్షమాపణ చెప్పేవరకు పోరాటం ఆగదు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్సులు తాటికంటి రవి కిరణ్, పెండ్యాల రాజు , జిల్లా ఐటీ సెల్ నాయకులు సూదటి వేణు, శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ,మండల




ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు సర్వు కుమార్, శివకృష్ణ,గుర్రాల రఘు మండల కార్యదర్శి మొగుళ్ళ నరహరి, బీజేవైఎం నాయకులు గుర్రం రమేష్ ,గుండెకారి గణేష్, బూత్ అధ్యక్షులు చల్లా విక్రమ్, నేరెళ్ళ శంకర్. తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

# కెరీర్ మార్గదర్శకత్వం పైన ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ %-%ఐఈటిఈ స్టూడెంట్స్ ఫోరమ్ (ఐఈటిఈ-ఐఎస్ఎఫ్ ) ఆధ్వర్యంలో ఆగస్టు 29, 2025న గ్లోబల్ క్వెస్ట్ సంస్థతో కలిసి కెరీర్ గైడెన్స్ పైన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలు మరియు ప్రపంచవ్యాప్త కెరీర్ మార్గదర్శకతపై విలువైన అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి సిబిఐటి ప్రిన్సిపాల్ డా. సి. వి. నరసింహులు, ఈసిఈ విభాగాధిపతి డా. కె. వసంత్, ఇన్‌చార్జ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నరహరిశాస్త్రి, మరియు ప్రొఫెసర్ ఎం. సుశాంత్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సెషన్ సమన్వయం మరియు విజయవంతమైన నిర్వహణలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ డా. టి. శ్రీధర్, డా.బి.నీరజా, మరియు డా.కె.సాయి కృష్ణలతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్లోబల్ క్వెస్ట్ నిపుణులు విద్యార్థులకు విదేశీ విద్య కోసం యూనివర్శిటీ ఎంపిక, అప్లికేషన్ ప్రక్రియ, స్కాలర్‌షిప్‌లు, మరియు కెరీర్ ప్రణాళికపై సవివర మార్గదర్శకత అందించారు. వారు పంచుకున్న విజయకథలు మరియు ప్రాయోగిక సూచనలు విద్యార్థుల్లో ప్రపంచ స్థాయి అవకాశాలను ధైర్యంగా అన్వేషించాలనే స్ఫూర్తి నింపాయి.

విద్యార్థులు ఈ ఇంటరాక్టివ్ సెషన్లో చురుకుగా పాల్గొని అడ్మిషన్లు, అవసరమైన నైపుణ్యాలు, అంతర్జాతీయ కెరీర్ అవకాశాలు వంటి అంశాలపై ప్రశ్నలు అడిగి, స్పష్టత పొందారు. ఈ చర్చలు వారి అకాడమిక్ మరియు ప్రొఫెషనల్ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా రూపొందించుకునేందుకు దారి చూపించాయి.

ఈ కార్యక్రమం సి బి ఐ టి విద్యార్థుల గ్లోబల్ పోటీ పరిసరాల్లో విజయవంతం కావడానికి అవసరమైన జ్ఞానం మరియు అవగాహన అందించాలనే ఐఈటిఈ-ఐఎస్ఎఫ్ నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది. ఈ ఈవెంట్‌ను ఐఈటిఈ ఛైర్మన్ శ్రీ



జి. బాలాజీ (తృతీయ సంవత్సరం ఈసిఈ ) మరియు ఐఈటిఈ వైస్ ఛైర్‌పర్సన్ శ్రీమతి కె. ఖుషి (తృతీయ సంవత్సరం ఈసిఈ ) ఈ కార్యక్రమ నిర్వహణ లో పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందించాలి



పాపన్నపేట, ఆగస్టు 31 (శుభోదయం న్యూస్) :
పంట నష్టపోయిన అన్నదాతకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25 వేల నష్ట పరిహారం అందించాలని భారాస మెదక్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ముద్దాపూర్,రామతీర్థం, కుర్తివాడ,ఆరెపల్లి,గాంధారిపల్లి,ఎల్లాపూర్ గ్రామంలో ముంపుకు గురైన రోడ్లను,చెరువు కాల్వలను,పంట పొలాలను ఆదివారం క్షేత్రస్థాయిలో ఆమె నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాణ నష్టం జరిగిందని విమర్శించారు. గతంలో కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏడుపాయల టేకుల గడ్డ ప్రాంతంలో బాధితులను హెలికాప్టర్ ద్వారా రక్షించామని గుర్తుచేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు సోములు,జగన్,శ్రీనివాస్,బాబాగౌడ్ తదితరులు ఉన్నారు.



# అన్నదాతను ఆదుకుంటాం

## -నీట మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లిస్తాం : మైనంపల్లి హనుమంతరావు

పాపన్నపేట, ఆగస్టు 31 (శుభోదయం న్యూస్):
భారీ వర్షాలతో నష్టపోయిన అన్నదాతను ఆదుకుంటామని మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం కుర్తివాడ గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. గతంలో ఇటువంటి వరదలు చూడలేదని అన్నదాతలు చెప్పారని ఆయన అన్నారు. నాగ్సా న్ పల్లి మెదక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ నానమ్మ భూదేవి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,గౌస్,నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# రాయారావు విశ్వేశ్వరరావు కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 31:- మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని రాయలాపుర్ గ్రామానికి చెందిన పాటల రచయిత,స్వరకర్త,గాయకుడు రాయారావు విశ్వేశ్వరరావు కు అరుదైన గౌరవం దక్కింది.2019 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం గురించి పాటలు రాయడం మరియు కంపోజ్ చేయడం ద్వారా అద్భుతమైన ఘనతను విశ్వేశ్వరరావు సాధించారు.ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,లండన్ సంస్థ వారు అతని ప్రతిభను గుర్తించి ప్రశంసా పత్రం అందించారు.స్నేహితుల రోజున ప్రతిఏటా స్వీయ రచనతో పాటు స్వరకల్పన చేసి ప్రతి పాటను తగిన వీడియో చేసి రాయరావు విష్ణు యూ ట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తిగా ఈ రికార్డ్ ను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేశారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ ఆర్.వేణుగోపాలరావు చిత్రంలో ఉన్నారు.అయితే విశ్వేశ్వర రావు కు వండర్ బుక్ రికార్డులో చోటు దక్కడం పట్ల ప్రముఖ సీనియర్ జర్నలిస్టు దోర్బల బాలశేఖర శర్మ,టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి.శ్రీనివాస శర్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

# వెంకటేశ్వర కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన వితరణ కార్యక్రమం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 31:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు రామాయంపేట వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు దామోదర్ రావు మోహన్ రెడ్డి పూసల మహేష్ యాదగిరి సాగర్ బల్ల భూమేష్ పొలాస ఆంజనేయులు ఎక్సైజ్ ఎస్సై విజయసిద్ధార్థ రమేష్ కాలనీవాసుల ఆధ్వర్యంలో భక్తులకు కాలనీవాసులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి.శ్రీనివాస శర్మ మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ ఆర్ వై న్యూస్ రామారావు యాదగిరి ప్రజాజ్యోతి బొంతల సత్యనారాయణ రాజ్ న్యూస్ బల్ల యాదగిరి ప్రజా సాక్షి తుజాల శ్రీనివాస్ గౌడ్ శుభోదయం న్యూస్ కమ్మరి వెంకట్,సుంకోజు దామోదర్ చారి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీవాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజ్యోతి ఆధ్వర్యంలో టీవీఎస్ బైక్ పై గణపతి నిమజ్జన కార్యక్రమం

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 31:- గత ఐదు సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితి పండుగకు మట్టి గణపతిని నిర్మిస్తూ నవరాత్రుల్లో ఐదు రోజులలో పూజ భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు గణపతిని హాస్టల్ విద్యార్థులు ఫుట్బాల్ క్రీడాకారులు విద్యార్థులు యువజ్యోతి సభ్యులు నిమజ్జనం తీసుకువెళ్లారు.టీవీఎస్ బైక్ పై కుర్చీ వేసి నిమజ్జనానికి విన్నుతా రీతిలో తరలించారు.నిమజ్జనంలో భజన పాటలు పాడుతూ గణేష్ మహారాజ్ కి జై జై అంటూ నినాదాలు చేస్తూ నరసింహ స్వామి గుట్ట వెనుక ఉన్న పాలసముద్రంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజ్యోతి సభ్యులు, క్రీడాకారులు హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాట్రియాల చిన్న చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 31:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఆదివారం నాడు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న చిన్న చెరువు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.గ్రామపంచాయతీ పరిధిలోని పన్యా తండా మార్గంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు.అదేవిధంగా కాట్రియాల హైస్కూల్ పునరావాస కేంద్రాన్ని కూడ పరిశీలించారు.పర్వతపూర్‌లోని పిఆర్ రోడ్డు గ్రామం నుండి గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా తెగిపోయిందని,స్థానిక ప్రజలు తెలుపగా ఈ విషయం తెలుసుకొని కిషన్ తండా నుండి ప్రత్యామ్నాయ రోడ్డు వేయాలని అధికారులను పేర్కొన్నారు.అలాగే రామాయంపేట మండలంలో ఉన్న రోడ్డు అంచనాలను సిద్ధం చేయాలని పిఆర్ అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మండల తహసిల్దార్ రజనీకుమారి రెవేన్యూ అధికారులు గ్రామ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల సేవలు ఆదర్శనీయం

**- అధికారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘన సన్మానం**

**- నలుగురు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పదవీ విరమణ**

నారాయణవనం ఆగస్టు 31( )విద్యుత్ శాఖలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్.వరకుమార్, కే.రాజశేఖర్ ధర్మజ్ఞాని, జీఎం పి. మురళి, డిఈఈ జి.కృష్ణమూర్తి సేవలు ఆదర్శనీయం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు.విద్యుత్ శాఖ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో పని చేస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్.వరకుమార్, కే.రాజశేఖర్ ధర్మజ్ఞాని, జీఎం పి. మురళి, డిఈఈ జి.కృష్ణమూర్తి ఆదివారం పదవీ విరమణ పొందుతున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పైన తెలిపిన అధికారులకు విద్యుత్ శాఖ కార్పొరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో ఘనంగా పదవీ



విరమణ సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారి సేవలను ప్రశంసించారు.అనంతరం పదవీ విరమణ పొందే చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్.వరకుమార్,



కే.రాజశేఖర్ ధర్మజ్ఞాని, జీఎం పి. మురళి, డిఈఈ జి.కృష్ణమూర్తి లకు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యుత్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా.

**-కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్.**



కుప్పం,ఆగస్టు 31౯): నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో నేడు సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన వివరాలను తెలిపారు. తదుపరి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎప్పుడు జరిగేది తెలియజేస్తామన్నారు.

## విజయం కాలేజ్ అధినేత డాక్టర్ తేజ మూర్తికి బర్తడే విషెస్ చెప్పిన బిజెపినాయకులు



పూతలపట్టు ఆగస్టు 31

చిత్తూరు విజయం కళాశాల అధినేత డాక్టర్ తేజ మూర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పూతలపట్టు బిజెపి అధ్యక్షుడు ప్రసాద్.కార్యదర్శి శ్రీనివాసులు. చిత్తూరు అట్లూరి శ్రీనివాసులు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు చిత్తూరు బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ దాము కేశవులు పాల్గొనడం జరిగినది

## ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసిన చంగప్ప

**- సమావేశంలో ప్రసంగించిన వక్తలు**



పలమనేరు, ఆగస్టు 31(

తన ముప్పై ఆరు ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో అంకిత భావంతో పనిచేసిన చంగప్ప తను పనిచేసిన చోటల్లా అందరి అభిమానాలు పొందారని సమావేశంలో ప్రసంగించిన వక్తలు తెలిపారు.పలమనేరు నియోజకవర్గం,గంగవరం మండలం జిఎల్ఎస్ ఫారం జడ్పీ ఉన్నతపాఠశాలలో పనిచేస్తూ ప్రధానోపాధ్యాయులు చంగప్ప ఆదివారం పదవీ విరమణ చెందారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ.....గత ముప్పై ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో వుంటూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నతులుగా చేశారన్నారు.తమ పిల్లలను కూడా డాక్టర్ లుగా చేసి సమాజానికి ఆరోగ్య సేవలు అందించాలని కోరుకున్నారన్నారు. ఉపాధ్యాయులు వృత్తికి మాత్రమే పదవీవిరమణ అని సమాజానికి, సేవలకు కాదన్నారు.తన కుటుంబ సభ్యులందరినీ ఈ పదవీ విరమణ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం,మాట్లాడించడం ఓ గొప్ప అనుభూతి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఉద్యోగులు ప్రతి ఒక్కరూ చివరి దశలో పదవీ విరమణ చెందుతారని అయితే ఉపాధ్యాయులుగా పనిచేసి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత చంగప్ప బంధువులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు,శ్రేయోభిలాషులు, ప్రధానోపాధ్యాయులు,పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని చంగప్ప దంపతులను సత్కరించి ఆయన కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని, ఆయన శేష జీవితం సుఖశాంతులతో కొనసాగాలని కోరుకున్నారు.ప్రసంగించిన వారిలో రిటైర్డు చిత్తూరు డివైఈఓ వాసుదేవ నాయుడు,మాజీ ఉపాధ్యాయ సంఘం నేత సోమచంద్రారెడ్డి, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు పరశు రాం, తాజుద్దీన్,ఉపాధ్యాయ సంఘం నేతలు రమణ, రామయ్య,విజయశేఖర్, రమ, విజయ కుమార్ లు ఉన్నారు.ఇంకనూ సిఆర్సీ హెచ్ఎం లు నాగరాజు,రమేష్,చెంగల్ రెడ్డి,జ్యోతీశ్వరన్,గణపతి నాయుడు లతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పట్టాభి,సంగీత,సురేష్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## డ్రాయింగ్ పోటీలతోవిద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయొచ్చు

**-ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

చిత్తూరు ఆగస్టు 31(

డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుకి తీయవచ్చునని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు.ఆదివారంలెర్న్ ఎక్స్ ఆర్ట్కార్నివల్-2025కార్యక్రమంలో భాగంగా ఆదివారంపీవీకేన్ కళాశాలఆడిటోరియంలో విద్యార్థులకుజరిగిన డ్రాయింగ్ పోటీలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గీస్తున్న చిత్రాలను ఆసక్తిగాతిలకించిఉత్సాహపరిచారు.విద్యార్థుల ఉత్సాహం చూసి ఎమ్మెల్యే స్వయంగా పెన్సిల్ పట్టి డ్రాయింగ్ వేశారు.తమ పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మను గీసి విద్యార్థులతో సమానంగా మార్కులు వేయాలని నిర్వాహకులకు అందించి. అందర్నీ ఆశ్చర్యపరిచాడు.. చదువుకునే రోజుల్లో పెద్దగా డ్రాయింగ్ వేయలేదనిఇప్పుడు పార్టీ సింబల్ బొమ్మ వేశాను అందరితో పాటే ఈ బొమ్మకు మార్కులు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్సాహపరిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకుమరిన్ని కార్యక్రమాలునిర్వహించాలన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి ఎన్ రాజసింహులు ప్రముఖులు సౌమ్యారెడ్డి,లెర్న్ ఎక్స్ ఆర్ట్ కార్నివల్ -2025నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక పరంగా అవగాహన కలిగి ఉత్తమ సేవలు అందించాలి.

**-ఘనంగా కుప్పం నర్సింగ్ కాలేజిలో స్నాతకోత్సవం.**

కుప్పం,ఆగస్టు 31 ):కుప్పం నర్సింగ్ కాలేజీలో స్నాతకోత్సవం వేడుకులను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్పర్సన్ ఎన్. శాంతానాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా. వసంత సింగరాయన్ ,విజయనగర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్,బెంగళూరు ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. డా.వసంత సింగరయన్ మాట్లాడుతూ, ఉత్తమ ప్రతిభతోపాటు ఉత్తమ సేవ ప్రదానం. ప్రస్తుత సాంకేతికపరంగా అవగాహన కలిగి ఉత్తమ సేవకు ప్రయత్నం చేయాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ కాలేజీని ఎంచుకున్నపుడే విజయానికి తొలిమెట్టు అని విద్యార్థులను అభినందించారు.బి.సి.ఎన్. విద్యాసంస్థల అధినేత బి సి నాగరాజ్ మాట్లాడుతతూ,



కాలేజీ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి డిగ్రీ పట్టా పొందడమే కాక 11 మంది డిస్టింక్షన్ సాధించడం చాలా గర్వకారణమన్నారు. 2025 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశామన్నారు. కళాశాల సెక్రటరీ సాగర్ రాజ్ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి తెలుగు తేజం పురస్కారం:



కార్వేటినగరం

ఐ ఎస్ ఓ గుర్తింపు పొంది సాహిత్యంలో 36 ప్రపంచ రికార్డులు సాధించిన జాతీయ సాహిత్య, సాంస్కృతిక ,సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక వారు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదినం సందర్భంగా తెలుగు భాష, తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి- సంప్రదాయాల అభివృద్ధికి సాహిత్యం , కళలు మరియు వివిధ రంగాల ద్వారా తెలుగు భాషాభివృద్ధికి అపూర్వమైన కృషి చేస్తున్నందుకు చిత్తూరు జిల్లా కార్వేటి నగరానికి చెందిన ఉపాధ్యాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కరణం గిరిబాబు తెలుగు తేజం పురస్కారం అందజేశారు. వీరు ఈ అవార్డును పల్నాడు జిల్లా నరసరావుపేటలో భువన చంద్ర టౌన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కరణం గిరిబాబు పూలమాల, శాలువా మరియు మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు . ఈ అవార్డు తనకు అందజేసినందుకు శ్రీ శ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ గారికి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం మరియు జాతీయ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్వేటి నగరం మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, గ్రామస్థులు కరణం గిరిబాబు సీఆర్పీ గణేష్ అభినందించారు.

## ఆలయంలో అన్నదాన కార్యక్రమం:



కార్వేటినగరం కార్వేటినగరం లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మేన పాటి దేశమ్మ వర్ధంతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేనపాటి సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి అరుదైన ప్రశంస.

**-ఆస్ట్రేలియా అత్యున్నత 'ప్రత్యేక సందర్శన కార్యక్రమంకు ఆహ్వానం.**




కుప్పం,ఆగస్టు 31 :ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రత్యేక సందర్శన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా నాయకులను గుర్తించి, వారితో దీర్ఘకాలిక వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించేందుకు ఆస్ట్రేలియా విదేశాంగ శాఖ ఈ అత్యున్నత దౌత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వుంటుంది.గత సంవత్సర కాలంలో ప్రభుత్వంలో లోకేష్ నాయకత్వం, అలాగే రాష్ట్రంలో మానవ వనరులు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ఆయన ప్రతిష్మాత్మక ప్రణాళికలను ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ లక్ష్యాలను సాధించడంలో ఆస్ట్రేలియా సహజ భాగస్వామిగా ఉంటుందని ఆ ఆహ్వాన లేఖలో స్పష్టం చేసింది.భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా 2001లో ఇదే ఎస్. వి.పి. కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటి చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, లోకేష్‌కు ఆస్ట్రేలియా పంపిన ఈ ఆహ్వానం గొప్ప విషయం.నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో ఆయన ప్రాధాన్యతల ఆధారంగా ఆస్ట్రేలియాలోని విద్యా రంగం, నైపుణ్యాభివృద్ధి నిపుణులు, పెట్టుబడిదారులు, ఆక్వాకల్చర్ మరియు మౌలిక సదుపాయాల రంగ నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం ఆస్ట్రేలియా, ఆంధ్రా మధ్య దీర్ఘకాలిక ఆర్థిక, పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలు మరియు సంబంధాలకు ఒక వ్యూహాత్మక అడుగుగా భావించబడుతోంది.లోకేష్‌కు అందిన ఈ అరుదైన ఆహ్వానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లభించిన గౌరవం, అవకాశం.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన మృతదేహానికి నివాళు:



కార్వేటినగరం

కార్వేటినగరం మండలం ఆర్ కే వి బి పేట పంచాయతీ దళిత వాడికి చెందిన సుమతి విద్యుత్ షాక్ తో మృతి చెందిన మృతదేహానికి గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు మరియు మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు,జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై,, పంచాయతీ ప్రెసిడెంట్ వినోద్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ రాజేష్,
జనసేన పార్టీ నాయకులు అశోక్ , సునీల్, జైపాల్ భాగ్యరాజ్ ,పాల్గొన్నారు

## కాణిపాకం కమ్మవారి శేష వాహనంఊరేగింపులో ఎమ్మెల్యే గురజాలజగన్ మోహన్ దంపతులు

చిత్తూరు ఆగస్టు 31 కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కమ్మ వంశస్థుల శేష వాహనసేవ, కళశాలఊరేగింపుకార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపా వెంకట్ తో కలిసి కలశాలతో ఊరేగింపు నిర్వహించి, ఆలయంలో జరిగిన అభిషేక సేవలో పాల్గొన్నారు.ఈ వాహన సేవలో పెంచుల కిషోర్. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు.మండల మండల కన్వీనర్ హరిబాబు నాయుడు.కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్. రాజేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు



# మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా కడియం వెంకటరావు నియామకం



కారంపూడి (శుభోదయం న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షునిగా కారంపూడి మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కడియం వెంకటరావు ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీచేసింది. కడియం వెంకటరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియ శీలక నాయకునిగా కారంపూడి మండలంలో మంచి గుర్తింపు ఉంది. అంతేకాకుండా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణరెడ్డి తో కడియం వెంకటరావు అత్యంత సన్నిహితుడు కావడంతో ఈ పదవి ఆయనకు దక్కినట్లు తెలుస్తుంది. తన నియామకానికి సహకరించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణరెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మందాల అంజిరెడ్డి, షేక్ అక్బర్ జానీ భాషా, వైసీపీ మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, యువజన విభాగం నాయకులు బైరెడ్డి బసివిరెడ్డి, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గురజాల రామారావు, జక్కిరెడ్డి నాగిరెడ్డి తదితర వైసీపీ నాయకులకు ఈ సందర్భంగా వెంకటరావు ధన్యవాదములు తెలిపారు. వెంకట్రావు నియామకం పట్ల కారంపూడి మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ సీనియర్ నాయకులు వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన.... మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ కోకిలగడ్డ చెంచయ్య



బాపట్ల,
(శుభోదయం న్యూస్): వైసిపి సీనియర్ నాయకులు వై వి సుబ్బారెడ్డిని బాపట్ల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కే చెంచయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ బలోపేతం చేయడం పైన, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం పట్ల చెంచయ్యను అభినందించడం జరిగింది.

# మన్ కీ బాత్ కు ప్రపంచవ్యాప్తంగా స్పందన- డా.చంద్రప్ప

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అభిప్రాయపడ్డారు.ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ గారు, 109 వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలు ప్రియాంక,పోలింగ్ బూత్ సభ్యులు పరంజ్యోతి,వార్డు సభ్యులు తో కలసి టీవీలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారమయ్యే ఈ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణాత్మకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. మోదీ తన మనసులో మాటలను ప్రజలతో పంచుకుంటూ, సామాజిక, సాంస్కృతిక, శాస్త్రీయ, క్రీడా రంగాలతో పాటు అభివృద్ధి అంశాలపై విలువైన సందేశాలను అందిస్తున్నారని తెలిపారు.ఇటీవల జరిగిన మన్ కీ బాత్ ఎపిసోడ్లో ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్లోని యువ ఫుట్బాల్ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రస్తావించారని, అది విన్న జపాన్కు చెందిన ఒక సంస్థ ఆ క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ముందుకు రావడం ఈ కార్యక్రమ ప్రభావానికి నిదర్శనమని చంద్రప్ప వివరించారు.ప్రధాని ప్రసంగాల ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి అందులోని స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు



# మానవత్వం చాటుకున్న వైయస్సార్సీపి యువ నాయకులు మాదిరెడ్డి మునిరామ్ రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడుపల్లి గ్రామం ఎన్టీఆర్ కాలనీ కాపురస్తుడు నావూరు నరసింహులు శనివారం ఉదయం స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న డక్కిలి వైఎస్ఆర్సిపి యువ నాయకులు మాదిరెడ్డి మునిరామ్ రెడ్డి నావూరు నరసింహులు హఠాత్ మరణానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ అయన అంత్యక్రియలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలుపుతూ నరసింహులు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# అర్హులైన ప్రతి దివ్యంగునికి పింఛన్ అందజేస్తాం :

## -గోళ్ళ సురేష్ యాదవ్

కారంపూడి, (శుభోదయం న్యూస్): అర్హులైన ప్రతి దివ్యంగుడికి సెప్టెంబర్ 1న పింఛన్లు పంపిణీ కూటమి ప్రభుత్వం చేసి తీరుతుందని మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ అన్నారు. కారంపూడి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి దివ్యాంగుడికి కచ్చితంగా పింఛన్లు అందజేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలియజేశారు. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందంటూ వారు భరోసా కల్పించారు. అర్హులైన ఏ ఒక్క దివ్యాంగుడి పింఛన్ తొలగించలేదు అంటూ ఆయన తెలియజేశారు. వైసిపి పార్టీ చేసే ప్రచారాలు, అపోహలను ఎవరు నమ్మొద్దు అంటూ అయన అన్నారు. అలాగే అర్హులైన దివ్యాంగుడి కి కొత్త పింఛన్లు కూడా కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# డి.వడ్డిపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లి పొంగళ్ళు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి.వడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి గ్రామం పవిత్రమైన గంగాజలం రాగి బిందెలతో తెచ్చి, పోలేరమ్మ తల్లికి అభిషేకం చేసి,పొంగళ్ళు పెట్టి,గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఈసారి వర్షాలు బాగా కురవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డి.వడ్డిపల్లి పల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లిని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ వెలిక%శీ%టి చెంచయ్య,బసవయ్య గారి నరసయ్య,వేపమాను రాములు, వలిపి ఆంజనేయులు,వి.సమాధి చెంచయ్య,బండారుశ్రీనివాసులు,పాపయ్య గారి ఈశ్వరయ్య తిరుపతి రామలక్ష్మయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# సిద్ధవటంలో భారీగా ఐదవరోజు వినాయక నిమజ్జనాలు




సిద్ధవటం, (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని ఎగువపేట గ్రామంలో వెలసిన వినాయక నిమజ్జనం ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆదివారం సిద్ధవటం పెన్నా నదిలో నిమజ్జనం చేశారు. అంతేకాకుండా సిద్ధవటం పెన్నా నది హై లెవెల్ బ్రిడ్జిపై ఒంటిమిట్ట సీఐ %శ్రీ% బాబుసిద్ధవటం ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాలకు క్రేన్ సహాయంతో విగ్రహాలను ఉమ్మరంగా పెన్నాలో నిమజ్జనం చేశారు ఒంటిమిట్ట.భాకరాపేట. మాధవరం, కడప.సిద్ధవటం. అట్లూరు.మండలాల నుంచి భారీగా వినాయక విగ్రహాలు ఐదవ రోజు నిమజ్జన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వంటి ఉంట సీఐ బాబు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు ఏర్పాటు చేశారు. రహదారిపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు వాహనముల నిలుపుదల లేకుండా నిర్వహిస్తున్నారు.

# సిద్ధవటంలో వినాయకుని లడ్డు వేలం పాట 47, వేలు వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న డాక్టర్ రవితేజ



సిద్ధవటం (శుభోదయం న్యూస్): వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన సిద్దోటం ఎగువపేట రామాలయం గుడి వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడి లడ్డు వేలంపాట గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం నిర్వహించారు లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన గట్టుపల్లి రవితేజ హెచ్చు దారుడుగా పాట పాడి 10 కిలోల లడ్డు 47 వేల కు దక్కించుకున్నాడు. గత ఐదు రోజులుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా సంతోషంగా నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అక్కి శెట్టి, మనీ మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా వినాయకుని విగ్రహం అక్కి శెట్టి సుబ్బరాయు డు సహకరించారు,అని లడ్డు వేలంపాట గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించగా అధికంగా వేలం పాట పాడి డాక్టర్ రవితేజ దక్కించుకున్నారు.అని ఉత్సవాలకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బంట్రోతు, తేజ, షేక్ మహబూబ్ బాషా ( బాబి) తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వికలాగ వృద్ధ మహిళకు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ సొసైటీ ఆసరా



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): మార్కాపురం పట్టణం తూర్పు బజార్ కి చెందిన చెందిన గూండా లక్ష్మీ అనే వికలాంగ వృద్ధ మహిళ గత నెల రోజుల నుంచి ఎర్రగొండపాలెం పట్టణ గవర్నమెంట్ కాలేజీకి ఎదురుగా ఉన్నటువంటి బస్సు సెంటర్లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళటం జరిగింది ఆ మహిళ నెలరోజుల నుంచి రోడ్డున పోయేవారు అందించే ఆహారం తినుకుంటూ ఇక్కడే నడవలేని స్థితిలో నిర్జీవంగా ఉన్నటువంటి సంఘటన ముస్లింయూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటింగ్ కమిటీ మెంబర్ మంద మరియా బాబు సొసైటీ సభ్యులు షేక్ భాషా మహమ్మద్ రఫీ సహకారంతో ఆ వృద్ధ మహిళ వద్దకు వచ్చి ఆమె వివరాలు తెలుసుకొని భోజనం పెట్టి ఆశ్రమంలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టి కొమరోలు లోని దీపు అనాధ వద్దురా ఆశ్రమంలో చేర్పించడం జరిగింది ఇస్మాల్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని తెలియజేశారు కనిపించిన తల్లిదండ్రులను ఈ విధంగా రోడ్డుపాలు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని వారి బంధువులు కూడా ఈ సంఘటనలు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకము అని అన్నారు సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారిని ఆశ్రమంలో చేర్పించే విధంగా ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఇస్మాయిల్ కోరారు.

# ఎవరికి దోచి పెట్టేందుకు ఈ ఇసుక దందా...



త్రిపరాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్) : యర్రగొండపాలెం నియోజక వర్గం పెద్దారవీడు మండలం కుంటలో ఏర్పాటు చేసిన ఇసుక డంపు వద్ద టన్ను రూ 1200 నుండి రూ1300 లోపు విక్రయిస్తున్నట్లు సమాచారం.సరిహద్దు పల్నాడు జిల్లా వినుకొండలో అదే ఇసుక టన్ను రూ 650 నుండి రూ 750 ల తక్కువ ధరలకే లభిస్తుండడం గమర్హం. యర్రగొండపాలెం నియోజక వర్గంలో ఇసుక కొనుగోలు భారంగా తోచిన గృహ నిర్మాణ కొనుగోలు దారులు తక్కువ ధరకు లభిస్తున్న ఇసుకను సరిహద్దు పల్నాడు జిల్లా వినుకొండ నుండి ఇసుకను కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. దీనితో యర్రగొండపాలెంలో ఇసుక కొనుగోలు డీలా పడినట్లు సమాచారం. ఈ ఇసుక డంపు నియోజక వర్గ పెద్దల అధీనంలో నడుస్తున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో వినుకొండ నుండి తక్కువ ధరకు లభించే ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్లను పల్నాడు, ప్రకాశం జిల్లా బర్డార్ అయిన గుట్టల ఉమ్మడివరం చెక్ పోస్ట్ దగ్గర కుంటలో ఏర్పాటు చేసిన డంపుకు సంబందించిన ప్రైవేటు వ్యక్తులు వాటిని అడ్డగించి ఇసుక టిప్పర్ల ఫోటోలను,వాటి బిల్లులను కుంట దగ్గర ఏర్పాటు చేసిన ఇసుక డంపు యజమానికి పంపుతున్నట్లు సమాచారం. వారి సమాచారంతోనే గుట్టల ఉమ్మడివరం చెక్ పోస్ట్ వద్ద వినుకొండ నుండి తక్కువ ధరకు ఇసుకను తరలిస్తున్న ట్రిప్పర్, ట్రాక్టర్ల నుండి ఎన్ని టన్నులయితే తీసుకు వస్తున్నారో అన్ని టన్నులకు కలిపి ఒక్కొక్క టన్నుకు రూ 350 ల చొప్పున కప్పం రూపంలో వసూలు చేస్తున్నట్లు వై పాలెం నియోజక వర్గంలోని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం వీరు వసూలు చేస్తున్న కప్పంలో నియోజక వర్గ పెద్దలకు వాటాలు అందుతుండడంతో అన్ని తెలిసి కూడా వారు మిన్నకుండిపోతున్నారనే విమర్శలు నియోజక వర్గంలో గుప్పుమంటున్నాయి.వీరికి నియోజక వర్గ పెద్దల అండదండలు పూస్కాలంగా ఉన్నట్లు వినికిడి. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ప్రయివేట్ వ్యక్తులు ఈ దందాలకు పాల్పడుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి చట్టపరమైన చర్యలకు ఉపక్రమించకపోవడం విశేషం.ఈ ఈ అక్రమ దందా ఇలానే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో దీని ప్రభావం ఏ మేరకు పార్టీ పై చూపుతుందోనని సొంత పార్టీ నాయకులే బహిరంగంగా చర్చించుకొవడం గమనార్హం. టన్నుకు 350 రూపాయల చొప్పున కప్పం వసూలుచేసి.దండుకుంటున్న ఈ అక్రమ దందాపై ఉన్న అధికారులు కళ్ళు తెరవాలని గృహ నిర్మాణదారులు కోరుతున్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమం లో టిడిపి మండల యువనాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ముఖ్య అతిధిలుగా బి. మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ లోనితన సొంత గ్రామం అయినటువంటి డి. అగ్రహారం గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి గణేష్ నిమజ్జనం సందర్భంగా తన గ్రామంలోని ప్రజలతోకలిసి కానాల మల్లికార్జున రెడ్డి సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి బి.మఠం ఎస్సై శివప్రసాద్ గారిని సాలువ తో ఘనంగా సన్మానించడం జరిగింది.





## 46300 రూపాయల ఆర్థిక సహాయం అందచేస్తున్న..

## - మియ్యపురం శశికాంత్ మరియు యువకులు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రానికి చెందిన జూకంటి మల్లేష్ కుమారుడు క్రాంతికి తీవ్ర అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరగా నిరుపేద కుటుంబానికి చెందిన చేతు ఆడుతే కానీ డొక్కా ఆడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం తమ స్థోమత వరకు ఆసుపత్రి లో పెట్టగా అపన్న హస్తం కోసం ఎదురు చూడగా విషయం తెలుసుకున్న బీర్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపురం శశికాంత్ పట్టణ యువతకు శోషల్ మీడియా ద్వారా ఆర్థిక సహాయం అందించవలసిందిగా యువతకు కోరగా బీర్కూర్ పట్టణ యువత ఏకతాటిగా ఒకటై తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయగా సుమారు 46 వేల 300 రూపాయలు కూడబెట్టి నేడు జూకంటి మల్లేష్ కి మియ్యాపురం శశికాంత్ ఆధ్వర్యంలో అందించారు. ఏ ఆపద వచ్చిన బీర్కూర్ వైవత ముందుకొచ్చి కావలసిన సహాయం అందిస్తున్నందుకు పట్టణ యువతకు శశికాంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నని బాబు,కొరిమే రఘు, అరే శివాజీ, యాట వీరేశం,పృథ్వి గౌడ్,రవి,లింగం,భూమయ్య,ధర్మ తేజ,సాయి, మెగనాథ్,చింటూ,ప్రశాంత్,అజీమ్,రాజు,అనిల్,రాజు,కలెత్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎం ఎస్ 26 వ మహాసభలకు బయలుదేరిన గోదావరిఖని ఆర్జీ 1 2 3 నాయకులు, కార్మికులు

### -కదంతొక్కిన హెచ్ఎంఎస్ ఎర్ర దండు కార్మికులు, నాయకులు



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయంన్యూస్ ):స్థానిక తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయం నుండి రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, నస్పూర్ కాలనీ లో జరిగే హెచ్.ఎం. ఎస్. 26 వ మహాసభలను జయప్రదం చేయడానికి గోదావరిఖని తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయం నుండి రమేష్ నగర్ ఎల్బీనగర్ సీతానగర్ చౌరస్తా జిఎం ఆఫీస్ మీదుగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ 26వ మహాసభకు భారీ బైక్ ర్యాలీతొ ఆర్జీ వన్, టూ, త్రీ, ఏరియాల నుండి హెచ్ ఎం ఎస్ కార్యకర్తలను తరలించడానికి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సభ విజయవంతం కోసం సుమారు వేయి మంది దాదాపు 12 ఏరియాల రీజియన్ నుండి రైళ్లలో, బైకులతో, మహాసభ జరిగే మంచిర్యాల జిల్లా లోని శ్రీరాంపూర్ నస్పూర్ కాలనీ కి చేరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో హెచ్.ఎం. ఎస్. అన్ని రంగాల కార్మికులకు దిక్సూచిగా మారనుందని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని. రాబోయే సింగరేణి ఎన్నికల్లో యజమాన్య తొత్తు సంఘాలను కూల్చడం ఖాయమని, రాష్ట్రంలో మరియు సింగరేణిలో హెచ్ఎంఎస్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించు కుంటుందని, దానికి మహాసభలే నిదర్శమని అన్నారు. ఈ మహాసభకు అనేక మంది కార్మికుల నాయకులు తరలివెళ్లారు.

## 43వ డివిజన్ లో వినాయక మండపాన్ని సందర్శించిన సింగరేణి ఎస్ ఓ టూ జి.ఎం డానియల్

### -డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలి



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత 33 వ డివిజన్ (43 వ డివిజన్) లో గణేష్ యువ మిత్ర మండలి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్న వినాయక మండపానికి ఆదివారం సింగరేణి ఆర్జీ వన్ ఎం.వి.టి.సి మెనేజర్ మరియు ఎస్ ఓ టూ జి.ఎం డానియల్ మండపం వద్ద వినాయక విగ్రహానికి నమస్కరించి కొబ్బరి కాయ కొట్టి డివిజన్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆ దేవుడి దీవెనలు ఉండాలని కోరడం జరిగింది, నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారికి సూచించారు. అనంతరం విగ్రహ దాత మేదరి శ్రీనివాస్ ప్రేమ లత గార్ల ఆధ్వర్యంలోనే నేడు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని, ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి యువ నేత గోడిశల నరేష్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ తో పాటు విగ్రహ దాత మేదరి ప్రేమలత శ్రీనివాస్, అదే విధంగా గణేష్ యువ మిత్ర మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ పెద్దమనుషులు పెర్క శ్రీనివాస్, తలపల్లి రవి, బంగారు రాజయ్య, సింగం శ్రీనివాస్, వడ్లకొండ ఆకాష్, అభి, బొడ్డు రమేష్, వేణు, మరెళ్ల రాజశేఖర్,గడ్డం శ్రీనివాస్, మల్లికార్జున్,కల్వల సతీష్, గణేష్, వడ్లకొండ సతీష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలం వైయస్సార్సీపి వైస్ ప్రెసిడెంట్ గా వలిపి ఆంజనేయులు



వెంకటగిరి నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్: తిరుపతి జిల్లా, డక్కిలి మండలం డి వడ్డిపల్లి గ్రామ పంచాయతీ చెందిన వల్లిపి ఆంజనేయులు ను , డక్కిలి మండలం వైయస్సార్సీపి ఉపాధ్యక్షులు గా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఒలిపి ఆంజనేయులు మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే మా ప్రియతమ నాయకులు వేంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో డక్కిలి మండల నాయకులు చింతల శ్రీనివాసులు రెడ్డి సూచనల మేరకు డి.వడ్డిపల్లి పంచాయతి నాయకుల మాజీ మండల అధ్యక్షులు వెలికంటి చెంచయ్య, సలహాలతో నన్ను డక్కిలి మండల వైఎస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకొన్నందుకు పేరుపేరునా అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూన్నారు. పార్టీ నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వడ్డీపల్లి ఎంపీటీసీ సామాది చెంచయ్య దేవులపల్లి మాజీ సర్పంచ్ మదమాల నారాయణరెడ్డి మాధవయ్య పాలెం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీహరి



రెడ్డి వేణు నాయుడు డి. వడ్డిపల్లి ప్రజలు సీనియర్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

### గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన....

### కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి

### అధ్యక్షులు కర్క నాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 31 : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్, మూసాపేట్ డివిజన్ పరిధిలో ని ముస్కిపేట, బాబు జగజీవన్ రామ్ నగర్ లో దాసోజు శ్రీనివాస్ చారీ, గురజాల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు. ఈ కార్యక్రమంలో కర్కలోహిత్ రాజ్, కర్క మహేష్, కర్క జితేందర్, శివ,దాసోజు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ దాసరి సావిత్రి వర్ధంతి

### -బాబర్ సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొంద్ర వెంకటేష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ




రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ పరిదిలో ఎన్టీపీసి పట్టణం లోని 23 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దివంగత దాసరి సావిత్రి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని పట్టణంలోని సి ఎస్ పి సివిక్ ఆఫీస్, సబ్ స్టేషన్ ఆవరణలో ఆదివారం నిరుపేద మహిళలకు చీరలను అందజేశారు.బాబర్ సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోంద్ర వెంకటేష్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ దాసరి సావిత్రి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆమె ఆశయ సాధన్ కోసం కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో గోపి, కలవేని రవి ముదిరాజ్. మాదాసు రవీందర్. మల్లేష్. కొంద్ర రేవంత్ సాయి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు"సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ

పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళలకు ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపేందుకు గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డు నందు సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం నాడు నిర్వహించనున్న "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" బహిరంగ సభ కోసం చేస్తున్న సభ ఏర్పాట్లను మరియు భద్రత ఏర్పాట్లను గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు, గురజాల డిఎస్పి జగదీష్ బాబు, యువ నాయకులు యరపతినేని నిఖిల్ పరిశీలించడం జరిగింది

## వేలంపాటలో లడ్డు ధర అత్యధికంగా రూ.31 వేలు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 31(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని ఎల్లమ్మస్వామి వీధి వాల్మీకిల వినాయకుడి వద్ద ఏర్పాటు చేసిన లడ్డు ప్రసాదం అత్యధికంగా వేలంపాటలో రూ.31 వేలు పలికింది.ఈ వేలంపాటలో లడ్డును మండలానికి చెందిన తలమర్ల లక్ష్మీనారాయణ దక్కించుకున్నాడు.గత ఐదు రోజులగా ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద కాలనీవాసులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట నిర్వహించారు.ఈ వేలంలో పలువురు భక్తులు పాల్గొని పోటీ పడ్డారు.చివరకు ఆ పవిత్ర ప్రసాదం అయిన మహా లడ్డు,అత్యధిక ధరకు తలమర్ల లక్ష్మీనారాయణ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ లడ్డు ప్రసాదాన్ని పొందిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ఇది కేవలం ఒక లడ్డు మాత్రమే కాదని,వినాయకుని కృప అనే భావనతో తాము దీన్ని దక్కించుకున్నారు.సమితి సభ్యులు విశ్వాసంతో,శ్రద్ధతో భక్తులు ఇలా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారి కోసం అత్యధికంగా వేలం పాట పాడి లడ్డును దక్కించుకున్నందుకు లక్ష్మీనారాయణ మండల ప్రజలు అభినందించారు.అనంతరం వినాయకుడి నిమజ్జనానికి తండోపతండాలుగా తరలివెళ్లి ఉత్సాహభరిత వాతావరణంతో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో మండల ప్రజలు వినాయక భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వేలంపాటలో లడ్డు ధర రూ.25 వేలు



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 31 (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు వేలంపాటలో అంబేద్కర్ కాలనీకి చెందిన సిద్దిగోల్ల అశోక్ కుమార్,గోవింద్ అమరేంద్ర రూ.25 వేలకు దక్కించుకున్నారు.అలాగే 5 రూపాయల నాణెం రూ.1000కి నందు కిషోర్ దక్కించుకున్నారు.గత ఐదు రోజులగా ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద కాలనీవాసులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట నిర్వహించారు.ఈ వేలంలో పలువురు భక్తులు పాల్గొని పోటీ పడ్డారు.చివరకు ఆ పవిత్ర ప్రసాదం అయిన మహా లడ్డు,అత్యధిక ధరకు అశోక్ కుమార్, గోవింద్ అమరేంద్ర లు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డు ప్రసాదాన్ని పొందిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ఇది కేవలం ఒక లడ్డే కాదని,వినాయకుని కృప అనే భావనతో తాము దీన్ని దక్కించుకున్నారు.సమితి సభ్యులు విశ్వాసంతో, శ్రద్ధతో భక్తులు ఇలా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కాలని వాసులు,పెద్దలు అభినందించారు. అనంతరం వినాయకుడి నిమజ్జనానికి తండోపతండాలుగా తరలివెళ్లి ఉత్సాహభరిత వాతావరణంతో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనాలు

చాత్రాయి మండలం (శుభోదయం న్యూస్) రిపోర్టర్- చంద్రశేఖర్: చాత్రాయి మండలం బూరుగు గూడెం గ్రామంలో వినాయక చవితి నిమగ్నం మేళ తాళాలతో గ్రామ పెద్దలు మహిళలు .యువకులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించారు
చాత్రాయి పోలీస్ వారు సమక్షంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమగ్నం జరిగింది ఇందుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చాత్రాయి పోలీసు వారు పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు బూరుగు గూడెం ప్రజలు పోలీసు వారికి అభినందనలు తెలియజేశారు.



# రాహుల్ గాంధీ భారత జాతికి క్షమాపణ చెప్పాలి

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి మండల అధ్యక్షులు విష్ణు యాదవ్

గోరి కొత్తపల్లి, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : గోరి కొత్తపల్లి మండలంలో భారతదేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ తల్లిని దూషించిన లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారతజాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన తల్లి గురించి అసభ్యకరంగా నినాదాలు వినిపించబడ్డాయని ఆరోపిస్తూ శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విష్ణు యాదవ్ మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానమని అన్నారు. జాతీయ హోదాలో ఉండి తల్లిని అవమానించడం సిగ్గుచేటు అని అన్నారు. భారతజాతికి క్షమాపణ చెప్పుతూ మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విష్ణు యాదవ్ తెలిపారు. దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు స్థానిక పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొట్ల సుమన్, మండల ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రభాకర్, బిజెపి జిల్లా నాయకులు నెల్లి వేణు, ఖరాబు బాబురావు, మాచపాక సతీష్, వంగరి రాంబాబు, దొంతుల నరేష్, జోరు



వీరస్వామి, తుమ్మలపల్లి అనిల్, సూదన బోయిన చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామనా కమిటీలు ఏర్పాటుకు శ్రీకారం

మంగపేట మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మంగపేట మండలంలో రాష్ట్రకమిటీ జిల్లాకమిటీ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆదేశాల మేరకు మంగపేట మండల లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శిలు జానపట్ల జయరాజు, మాట్లాడుతూ 25 గ్రామపంచాయతీలలో అంబేద్కర్ యువజన సంఘ%శీ% నూతన గ్రామ కమిటీలు ఈనెల 8వ తారీఖు నుండి ఎస్సి ఎస్టీ బీసీ ఓసి మైనార్టీలను కలుపుకొని గ్రామ గ్రామాన నూతన అంబేద్కర్ గ్రామ కమిటీలు వేయడం జరుగుతుంది.అని తెలిపినారు ఇట్టి కార్యక్రమానికి మండల కమిటీ కార్యదర్శిలు ప్రచార కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ముఖ్య సలహాదారులు మరియు సంఘం సీనియర్ నాయాకులు అంబెద్కర్ అబ్యుదయ వాదులు అందరు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలుపుతున్నాము



# మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి మహిళ మండల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మంగపేట, మండల రిపోర్టర్– తులసి (శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఏటూరు నాగారం మండల మహిళ కమిటీ జిల్లా నూతన మహిళ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఈసం రాజు, అధ్యక్షతనము జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ అన్ని రంగంలో ఆదివాసి మహిళలు ముందుండలని మహిళలకు అవకాశం కల్పించాలని కోరుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజనుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివా సి గిరిజనుల చట్టాలు 1/59, 1/70, పెసా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నూతన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఏటూరునాగారం మండల మహిళ కమిటీ ములుగు జిల్లా నూతన మహిళ కమిటీ ఎన్ను కోవడం జరిగింది మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి మహిళ ఏటూరు నాగారం మండల కమిటీ అధ్యక్షులు పెనుక నాగమణి, ఉపాధ్యక్షులు పూనెం నిర్మల, ప్రధాన కార్యదర్శి ఈసం స్వరూప, కోశాధికారి పొలం సునీత, కార్యదర్శులు ఇరప సుజాత, గుంటి సరోజన, గుమ్మడి స్వాతి, పలక మమత, ఈక ధనలక్ష్మి, బత్తుల సమ్మక్క, బూర్క చంద్రకళ, జిల్లా నూతన మహిళ కమిటీ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి మహిళ జిల్లా కమిటీ అధ్యక్షులు పలక గంగా, జిల్లా ఉపాధ్యక్షులు, అరుణ, జిల్లాప్రధాన కార్యదర్శి, కొప్పుల సరిత, కోశాధికారి మలకం రాధిక, కార్యదర్శులు ఈక మహాలక్ష్మి, తోలేం సౌమ్య, ఈసం స్వాతి, రేగ మానస, కురసం నరసక్క, వాసం అన్నపూర్ణ, మలకం



రవలి,లను నూతన మహిళ కమిటీ ఎన్ను కోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర నాయకులు, ఈసం యాదయ్య, జిల్లా నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, మన్య సీమ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, పున్నెం రాములు, తోలేం నరసింహారావు, జార సాంబశివరావు, దొడ్డ విష్ణుమూర్తి, ఈసం సారయ్య, ఈసం శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కావటి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూరెళ్ళ దేవేందర్, ప్రధాన కార్యదర్శి పీసరి వెంకట్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు సుధాకర్, పీసరి శ్రీనివాస్ రెడ్డి, నరహరి, మాజీ సర్పంచ్ కావటి మచ్చ గిరి, జక్కుల వెంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## -కనీస వేతనం 26,000/- గా నిర్ణయించి అమలు చేయాలి సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలి

## -ఎం శ్రీనివాస్. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరి ఖని ఐ ఎఫ్ టీ యు. కార్యాలయం లో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్. లు మాట్లాడుతూ మన రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, బసంత్ నగర్, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీమ్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వేతనాలు ఉద్యోగ రెగ్యులరైజేషన్, ఉపాధి, ఉద్యోగ భద్రత, పని గంటల భారం, పని స్థలాల్లో రక్షణ. తదితర సమస్యలతో పాటు వీ డి ఏ. వర్తించే కార్మికులకు ఐదేళ్ల కు ఒకసారి, అది వర్తించనీ వారికి రెండేళ్లకోసారి వేతనాలు సవరించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని.ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహించ బడుతున్నాయని ఫ్యాక్టరీలలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికీ 40 వేల మంది కార్మికులు అత్యంత ప్రమాదకర స్థితిలోనూ మరో



5.వేల మంది తీవ్ర ప్రమాదక ర స్థితిలో విధులు నిర్వహిస్తున్నారనీ అన్నారు.ఈ స్థితిలో వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్ కోడ్ ద్వారా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ అధికారులను కుదించి లేబర్ ఫెసిలేటర్స్ గా మార్చింది.ఈ చర్య కార్మిక వర్గం రక్షణ, హక్కులకు నష్టకరమైందని అన్నారు. లేబర్ కోడులను ఆధారం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పై పని భారం మోపడానికి 8. గంటల పని దినాన్ని 10. గంటలకు మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఇది అంతర్జాతీయ కార్మిక సంస్థ పేర్కొన్న వారానికి 48. గంటల పని దినానికి విరుద్ధం నిజానికి పని వారమంటే ప్రస్తుతం ఉన్న "కనీస వేతనాల" (సెంట్రల్) రూల్స్ ప్రకారం వారానికి 48. గంటలు మాత్రమే పని చేయాలని అందువలన కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల




సమస్యల పరిష్కారానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టు యు ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్. 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తుందని ఈ సదస్సులో వేలాదిగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సదస్సుకు ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా నాయకులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, పి స్వామి, కొండ్ర మొగిలి, ఎం దుర్గయ్య, టీ రాయమల్లు,ఎడ్ల రవికుమార్, ఎం.కొమరయ్య,బి.కొమరయ్యరమేష్, పెరుక వెంకటస్వామి, ఓదెలు, పద్మ, రాజేశ్వరి, రాయమల్లమ్మ, బానమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు రవీంద్ర భారతిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

తెలుగు భాషా దినోత్సవం గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో బిక్కికృష్ణ సమక్షంలో టీడీ విజయ్ కుమార్ మంత్రి అతిథిగా విచ్చేసిన ఈ సభకు చాలా ఘనంగా జరిగింది. ఎందరో అతిరథ మహా కవులు కళాకారులు సినిమా కళాకారులు విచ్చేశారు. చాలామందికి కళాకారులకు విద్యా



సంగీత సాహిత్య మున్నగు కళలలో ప్రావీన్యులైనటువంటి కళాకారులకు ఈ జాతీయ పురస్కారములు ఇవ్వడం జరిగింది. ఎందరో మహాకవులు తమ కవిత గానం చేశారు. బిక్కీ కృష్ణగారి గజల్స్ కూడా పాడారు.తెలుగు జానపద కలల దినోత్సవం సందర్భంగా అనేకమైన కలలు ప్రదర్శించబడ్డాయి. అందులో తెలంగాణ ప్రాంతం నుంచి నల్లగొండ వరంగల్ లో నిజాంబాద్ నాగర్ కర్నూల్ జిల్లా నుండి కలలు ప్రదర్శించబడ్డాయి. జానపదాల్లో ముఖ్యంగా కోలాటాలు డబ్బులు కిన్నెర బతుకమ్మ ప్రదర్శన గిరిజన నృత్య ప్రదర్శన మున్నగునవి ఘనంగా జరిగాయి.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి లో సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున. మేడిపల్లి రైతు వేదిక ప్రక్కన డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన నుండి ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రామగుండం నియోజకవర్గంను సుందర వదనంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని ఆలోచన చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి అధికారుల తో మాట్లాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేశారని మేడిపల్లి యువత ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క ఓపెన్ జిమ్ ను ఉపయోగించుకొవలని మల్లేష్ చూసిచ్చారు ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతంగా ఉత్సాహంగా ఉంటామని మల్లేష్ తెలిపారు మా మేడిపల్లి గ్రామానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నకి మరియు సింగరేణి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్, రవికంటీ నాగరాజు,గడ్డం మణికంఠ, గొల్లపల్లి సత్యం, తౌటం మారుతి,పందిరి శరత్, దోనిరి సతీష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గణపతి హోమం, అనంతరం అన్నదాన కార్యక్రమం

## లైన్ లారీ యాజమాన్యాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందురు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):స్థానిక గంగానగర్ లోని రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో గణపతి నవరత్న భాగంగా ఆదివారం రోజున గణపతి హోమం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి లారీ కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని ఆ గణపతిని ప్రతి ఒక్కరు వేడుకున్నారు అలాగే గణపతి వారికి ఆయువు ఐశ్వర్యాలు కల్పించాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యం.డి. ఖాజా మొహినొద్దీన్ (అమ్ము భాయ్) తంగెళ్ల పాండు రంగారావు (గౌరవ సలహాదారులు) గండ్ర రఘుపతి రావు కర్రి తరుణ్ కుమార్ యం.డి. అర్షద్ వైద్య శ్రీనివాస్ యం.డి. సలీం పాష యన్న రాంరెడ్డి గుడికందుల లచ్చయ్య (సీతయ్య) యం.డి. రాజ్ మహ్మద్ వైద్య శ్రీనివాస్ సయ్యద్ కరీం గండ్ర ఆనంద రావు మాదారపు హరీష్ రావు పొన్నం శ్యామ్ సుందర్ గౌడ్ చల్లా రాజిరెడ్డి బొద్దుల శ్రీనివాస్



యం.డి. కరీం యం.డి. మోహిత్ ఖాన్ (వాజిద్) మేడి శ్రీనివాస్ చెల్పూరి సతీష్ మేకల రవి యాదవ్ సామంతుల రాజు ఈసం పల్లి రవీందర్ మొగిలి అన్నఅధిక సంఖ్యలో సంఘ నాయకులు పాల్గొన్నారు.